బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో బీఆర్ఎస్‌లో చేరిన కులాస్‌పూర్ నాయకులు

దుబ్బాక యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి జగన్

మోపాల్ (ఖలీల్‌వాడి)/ ధర్పల్లి, నవంబర్ 5 : మోపాల్ మండలంలోని కులాస్‌పూర్ గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సుమారు వంద మంది పార్టీలో చేరగా.. బాజిరెడ్డి గోవర్ధన్ వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బాజిరెడ్డి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాజిరెడ్డి జగన్ సమక్షంలో సుమారు 200 మంది..

ధర్పల్లి, నవంబర్ 5 : ధర్పల్లి మండలంలోని దుబ్బాక బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు వంద మంది యువకులు ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. రూరల్‌లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. వారికి బాజిరెడ్డి జగన్ గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రాజెక్టు రామడుగు గ్రామంలోని కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు 100 మంది యువకులు జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రచారంలో భాగంగా ప్రాజెక్టు రామడుగు గ్రామానికి వచ్చిన జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, దుబ్బాక గ్రామ శాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కె.నవీన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, ఎంపీటీసీ పెండ గంగాధర్, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, సర్పంచ్ వెంకటేశ్, నాయకులు వినోద్, గోవర్ధన్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డికే మా మద్దతు

■ దుబ్బాక కుమ్మరి సంఘ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

బీఆర్ఎస్ నాయకులకు తీర్మాన కాపీని అందజేస్తున్న కుమ్మరి సంఘం సభ్యులు

ధర్పల్లి, నవంబర్ 5 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు పూర్తి మద్దతు తెలుపుతూ మండలంలోని దుబ్బాక కుమ్మరి సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామంలోని కుమ్మరి సంఘంలో ఆదివారం ప్రత్యేక సమావేశమై బాజిరెడ్డికే మద్దతు తెలుపుతామని తీర్మానం చేసి, తీర్మాన కాపీని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ గంగాధర్‌కు అందజేశారు. కార్యక్రమంలో విజయేందర్ రెడ్డి, నర్సయ్య, కుమ్మరి సంఘ పెద్దలు పాల్గొన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం

మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇందల్వాయి, నవంబర్ 5 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేశారు. మండలంలోని మల్లాపూర్, లోలం గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అంతకుముందు ఆయా గ్రామాల్లోని మల్లికార్జునస్వామి, వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో సర్పంచులు లోలం సత్యనారాయణ, మమతా శేఖర్ ఆధ్వర్యంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. కారు గుర్తుకే ఓటు వేసి రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధీర్, నాయకులు గంగాధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఐ వెస్లీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

డిచ్‌పల్లి, నవంబర్ 5 : మండలంలోని బర్ధిపూర్ గ్రామంలో ఉన్న సీఎస్ఐ వెస్లీ చర్చిలో సంఘ కాపరి రెవరెండ్ దినకర్ ఆధ్వర్యంలో ప్రపంచ సబ్బాతు బడుల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి ప్రత్యేక సందేశమిచ్చారు. 1780 ఇంగ్లాండ్ దేశానికి చెందిన రాబర్ట్ రైక్ ఈ పరిచర్య ప్రారంభించారని తెపారు. చిన్నపిల్లలతో పెద్దలు బాధ్యతగా ఉండాలని, తల్లిదండ్రులు చెప్పిన మాటలు పిల్లలు విని జీవితంలో ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లను పంచి పెట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మారావు, దేవరాజ్, పౌల్, ప్రభాకర్, సీమోన్, ఇందిర, ప్రతిమ, సమీక్ష పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు

ఘనంగా ఊర పండుగ

ఊరపండుగలో పాల్గొన్న మిట్టాపల్లి గ్రామస్తులు

డిచ్‌పల్లి, నవంబర్ 5 : మండలంలోని మిట్టాపల్లిలో ఊరపండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా డప్పువాయిద్యాల మధ్య బోనాలను ఊరేగించారు. గ్రామదేవతలకు బోనాలు, నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు వన భోజనాలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ తేలు గణేశ్, ఎంపీటీసీ బాలగంగాధర్, ఉప సర్పంచ్ సరస్వతీ కిషన్, మాజీ సర్పంచ్ బిల్ల రమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఒడ్డెం నర్సయ్య, వీడీసీ సభ్యులు, రైతుబంధు సమితి గ్రామ కో-ఆర్డినేటర్ గోపు వెంకన్న పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 1995-96 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

ఇందల్వాయి, నవంబర్ 5 : మండలంలోని సిర్నాపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన 1995-96 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామంలోని పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకరినొకరు ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబసభ్యుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాడు పాఠశాలలో చేసిన అల్లర్లను, జ్ఞాపకాలను నెమరువేసుకొని, ఆటపాటలతో రోజంతా సందడి చేశారు. తాము చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా సహకారమందిస్తామని పూర్వ విద్యార్థులు తెపారు. అనంతరం తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

జాగృతి కన్వీనర్ల నియామకం

నియామకపత్రాన్ని అందజేస్తున్న జాగృతి నాయకులు

ధర్పల్లి, నవంబర్ 5 : భారత జాగృతి సంస్థాగత నియామకాల్లో భాగంగా మండలకేంద్రంలో జాగృతి నాయకులు ఆదివారం సమావేశమై కన్వీనర్లను నియమించారు. విద్యార్థి విభాగం రూరల్ కన్వీనర్‌గా అవుసుల రాము, కో-కన్వీనర్ లక్కం రాహుల్, గోవింద్‌పల్లి కన్వీనర్‌గా గోలెం నవీన్, కో-కన్వీనర్‌గా కుంట శేఖర్, రామడుగు కన్వీనర్‌గా జి.ప్రమోద్, కో-కన్వీనర్‌గా కె.భానుచందర్, మైలారం కన్వీనర్‌గా నూత్‌పల్లి సురేశ్, కో-కన్వీనర్‌గా ఎంపల్లి విజేందర్, దుబ్బాక కన్వీనర్‌గా మొచ్చె గణేశ్, కో-కన్వీనర్ ఈ.సురేశ్, సల్లగరిగె కన్వీనర్‌గా జంగిడి సురేశ్, కో-కన్వీనర్‌గా మగ్గిడి ప్రసాద్, కేశారం కన్వీనర్‌గా మగ్గిడి శ్రీపాల్, కో-కన్వీనర్‌గా మగ్గిడి గంగాధర్‌ను నియమించారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధానకార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షుడు అవంతిరావు సూచనల మేరకు కన్వీనర్ల నియామకాన్ని చేపట్టినట్లు జాగృతి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిరికొండ మండల కన్వీనర్ గంగాధర్, వినీల్, రూపేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ తండాలో సంత ప్రారంభం

సంతలో పాల్గొన్న ప్రజలు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 5 : మండలంలోని మల్కాపూర్ తండాలో జగదాంబ మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డు వద్ద వారాంతపు సంతను సర్పంచ్ హరిచంద్‌నాయక్, ఉప సర్పంచ్ మోతీనాయక్ గ్రామపెద్దలతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ప్రతి ఆదివారం అంగడి ఉంటుందని గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల వారు సంతను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.